# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 02 - ఆగష్టు- 2025 సంపుటి : 16 సంచిక : 03 పేజీలు 08 వెల : 6/-


## నిజాన్ని నిర్భయంగా

# ప్రజలకు అందించడమే జర్నలిజం

- ఇంటి పేరులా 'జర్నలిస్టు' అని పెట్టుకుంటున్నారు
- సోషల్ మీడియాలో అసభ్య భాషతో జర్నలిజాన్ని నిర్వీర్యం చేస్తున్నారు
- కనీస అర్హతలు లేకుండా జర్నలిస్టులుగా చలామణీ అవుతున్న వాళ్లని సీనియర్లే పక్కన పెట్టాలి
- 'నవ తెలంగాణ' 10వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాజకీయ నాయకులపై విశ్వసనీయత దెబ్బతిన్నట్టుగానే జర్నలిస్టుల విశ్వసనీయత కూడా క్రమంగా తగ్గుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు పత్రికలు, ప్రసార సాధనాలంటే ప్రజలకు విశ్వసనీయత ఉండేదని, ప్రస్తుతం జర్నలిస్టు విలువలు పూర్తిగా తగ్గిపోయాయని వ్యాఖ్యానించారు. ఓనమాలు రాని వాళ్లు, కాగితం ఇస్తే అక్షరాలు రాయడం రాని వాళ్లు జర్నలిస్టులుగా చలామణీ అవుతూ జర్నలిజాన్ని నిర్వీర్యం చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో శుక్రవారం జరిగిన 'నవ తెలంగాణ' సంస్థ పదో వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్.. సోషల్ మీడియా జర్నలిస్టుల తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎవడు పడితే వాడు జర్నలిస్టు అంటూ తమ రాతలతో, చేతలతో సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఆవారాగా రోడ్ల మీద తిరిగే వాళ్లు కొందరు సోషల్ మీడియా జర్నలిస్టులమంటూ తమ అసభ్యకరమైన భాషతో జర్నలిజం వ్యవస్థను నిర్వీర్యం చేసి, విశ్వసనీయత దెబ్బ తీసేలా ప్రవర్తిస్తున్నారని సీఎం అన్నారు. ఇక, మీడియా సమావేశాల్లో కొందరు.. కాలు మీద కాలు వేసుకుని కూర్చొని.. 'సీనియర్ జర్నలిస్టులకు గౌరవం ఇవ్వవా? నమస్తే పెట్టవా?' అన్నట్టు తమ వైపు చూస్తుంటారని తెలిపారు. అలాంటి వారిని చూసినప్పుడు వేదిక దిగి కొట్టాలని తనకు అనిపిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ, తన స్థాయి, హోదా గుర్తు వచ్చి ఆగిపోతున్నానని చెప్పారు. కలం, కాగితం ఇస్తే కొందరికి అ, ఆ లు, ఏబీసీడీలు కూడా రావని, అలాంటి ఓనమాలు రాని వారు పిచ్చిరాతలతో వ్యవస్థను నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏదో ఇంటి పేరు జర్నలిస్టు అయినట్టు, తమ తాత, ముత్తాతల నుంచి జర్నలిస్టులుగా సేవలందిస్తున్నట్టు కొందరు తమ పేరు ముందు జర్నలిస్టు అని పెట్టుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. కనీస అర్హతలు లేకుండా చాలా మంది జర్నలిస్టులుగా చలామణీ అవుతున్నారని, అలాంటి వాళ్లను సీనియర్ జర్నలిస్టులే పక్కన పెట్టాలని సూచించారు. సీనియర్ జర్నలిస్టులు అలాంటి వారిని అసలు తమ పక్కన కూడా కూర్చోపెట్టుకోకూడదని తెలిపారు. జర్నలిస్టు మేధావులంతా కలిసి జర్నలిజం అనే పదానికి అర్థం వెతకాల్సిన దుస్థితి ప్రస్తుతం తలెత్తిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన జర్నలిస్టులంతా ఒక లక్ష్మణ రేఖ గీసుకుని ఓవైపు ఉండి, అరాచకాలు చేసే జర్నలిస్టులను మరోవైపునకు నెట్టాలని ముఖ్యమంత్రి కోరారు. కాగా, ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తాలన్నా, తప్పు చేసిన అధికార పార్టీని గద్దె దించాలన్నా కమ్యూనిస్టు పార్టీలు ఎప్పుడూ ముందుంటాయని ముఖ్యమంత్రి రేవంత్ ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. తమ్మినేని వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు 2023లో తమ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పరోక్షంగా కారణమై ఉంటాయని అభిప్రాయపడ్డారు. ప్రజాపాలన మరో దఫా కొనసాగేందుకు కమ్యూనిస్టుల సహకారం కావాలని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు అందించడమే అసలైన జర్నలిజం అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అనుకూల మీడియా సీఎం, మంత్రులపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ జర్నలిజం విశ్వసనీయతను దెబ్బతీస్తోందని చెప్పారు. తమకు వ్యతిరేకంగా వార్త రాసిన వారిపై గత పాలకులు ఉక్కుపాదం మోపి అణగదొక్కారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం బీఆర్ఎస్ అనుకూల మీడియా వికృత చేష్టలను ఉపేక్షిస్తోందని చెప్పారు. అయితే ఓ పరిమితి దాటిన తర్వాత వారి ఆగడాలను తాము కూడా ఉపేక్షించమని పొంగులేటి ఈ సందర్భంగా హెచ్చరించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మాట్లాడుతూ.. పత్రికలంటే నిజాన్ని కప్పి ఉంచేవి కావని, ప్రజలకు పూర్తిగా విపులీకరించి చెప్పేవన్నారు. సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించలేని మోదీ ఒక దద్దమ్మ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే ఒక్క ప్రకటన కూడా ఇవ్వమని మాజీ సీఎం కేసీఆర్ అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, జూలకంటి రంగారెడ్డి, సమాచార కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# అణుబాంబులాంటి ఆధారాలున్నాయి

- బిజెపి కోసం ఇసి ఓట్ల చోరీ రుజువు చేయడానికి ఆటంబాంబు లాంటి ఆధారాలు మాదగ్గర ఉన్నాయి
- అవి పేల్చామో ఇసి దాక్కోవడానికి కూడా చోటు దొరకదు ఇసి తీరు దేశద్రోహం కంటే తీవ్రమైనది
- దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న ఏ ఒక్క అధికారినీ వదిలిపెట్టం
- కాంగ్రెస్
- అగ్రనేత రాహుల్ సంచలన వ్యాఖ్యలు రాహుల్
- మాటలను పట్టించుకోం : ఇసి



**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన , దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. రాహుల్ మాటలను పట్టించుకోవాల్సిన పనిలేదని తెలిపింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవర ణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ శుక్రవారం వి డుదల చేసింది. అయితే ఈ ప్రక్రియను ముందునుంచీ వ్య తిరేకిస్తున్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. " రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటి నుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే ఈసీ గురించి బయటపడింది. ఆర్నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు " అని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. బీజేపీ కోసమే ఈసీ ఈ ఓట్ల చోరీకి పాల్పడుతోందని రాహుల్ మండిపడ్డారు. "ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం" అని విపక్ష నేత హెచ్చరించారు.

### ఆ మాటలు పట్టించుకోవద్దు : ఈసీ

ఓట్ల చౌర్యంపై రాహుల్‌తోపాటు విపక్షాలు చేస్తోన్న ఆరోపణలు కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని తేల్చి చెప్పింది. ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపింది. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తమ అధికారులకు చెప్పామని ఈసీ స్పష్టం చేసింది. పారదర్శకంగా పనిచేస్తూనే ఆరోపణలను విస్మరించాలని అధికారులకు సూచించింది.

# బనకచర్ల పాపం కేసీఆర్, హరీశ్‌దే!

- కేంద్రానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు ఆపాం
- ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే యాత్ర
- దేవుడి పేరుతో బీజేపీ చిచ్చు: మహేశ్‌గౌడ్
- వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో టీపీసీసీ జనహిత పాదయాత్ర



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రయోజనాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీకి తాకట్టు పెట్టిందని టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. అప్పటి సీఎం కేసీఆర్, సాగునీటి మంత్రి హరీశ్‌రావు ఏపీ పాలకులకు తలొగ్గి చేసిన తప్పిదాలను సరిదిద్దేందుకు.. తెలంగాణ వాటా వెనక్కి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్రానికి ఫిర్యాదు చేసి బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకున్నామని తెలిపారు. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర రెండో రోజు శుక్రవారం ఉదయం పరిగి పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ గార్డెన్స్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా సంగుపేట నుంచి జోగిపేట వరకు పాదయాత్ర నిర్వహించారు. జోగిపేటలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడారు. పాదయాత్ర అనేది కాంగ్రెస్ సంస్కృతిలో ఓ భాగమని, ప్రజలతో మమేకమై కష్టసుఖాలు తెలుసుకునేందుకే టీపీసీసీ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని మహేశ్‌గౌడ్ తెలిపారు. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొంటారని చెప్పారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలుచేసి తీరుతామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల గురించి కేసీఆర్ కూతురు, అల్లుడికి ఏం సంబంధమని మహేశ్‌గౌడ్ ప్రశ్నించారు. అసలు కవిత ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా తెలుసా అని ప్రశ్నించారు. కేసీఆర్ మంచోడని ఏపీ మంత్రి లోకేశ్ కితాబునిస్తున్నారని, బనకచర్ల విషయంలో కేసీఆర్ ఏపీకి లాభం చేయడమే దీనికి కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే త్యాగాల పార్టీ అని.. సోనియా, రాహుల్ ప్రధాని అయ్యే అవకాశమున్నా త్యాగం చేశారని మహేశ్‌గౌడ్ చెప్పారు. "మోదీ ఏం చదువుకున్నారు? ఏం సర్టిఫికెట్ ఉందో ఎవరికీ తెలియదు. అలాంటి వ్యక్తి కుల, మతాల పేరిట ప్రజల చిచ్చుపెట్టి పాలిస్తున్నారు. దేవుడు దేవుడే.. రాజకీయం రాజకీయమే. కానీ బీజేపీకి ఓట్ల కోసం శ్రీరాముడు కావాల్సి వస్తోంది. బీజేపీని ఏమైనా శ్రీరాముడు స్థాపించాడా? శ్రీరాముడికి బీజేపీకి ఏం సంబంధం? ఇలాంటి రాజకీయాలు చేస్తున్న బీజేపీతో వచ్చే తరాలకు కూడా శాపమే.." అని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఇక బీసీలకు సామాజికన్యాయం కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పరితపించడం అభినందనీయమని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. రాహుల్‌గాంధీ ఏ రాష్ట్రానికి వెళ్లినా తెలంగాణ మోడల్ గురించే చెబుతుంటారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
02-08-2025


## ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ / డిచ్పల్లి

నిజామాబాద్ జిల్లాలోని డిచ్పల్లి లో గల తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసిన సందర్భంగా ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంతి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిచ్పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద తెలంగాణ యూనివర్సిటీకి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు గాను ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు సాగర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ 2006లో అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో ఏర్పాటు చేశారని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చిరకాల కోరిక అయిన ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు విద్యార్థి విభాగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా, లేక గ్రామీణ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. నాలుగు కోర్సులతో కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 240 సీట్లతో ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ మహేందర్, వైస్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, ఎన్ ఎస్ యు ఐ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్, జనరల్ సెక్రెటరీ జనార్ధన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి పదవీ విరమణ మహెూత్సవానికి హాజరైన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యుడు పోచారం శ్రీనివాస రెడ్డి వ్యక్తిగత సహాయకుడు పాతూరి లక్ష్మా రెడ్డి పదవీవిరమణ సన్మాన మహెూత్సవానికి పోచారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిజామాబాద్ జిల్లా లోని రుద్రూర్ మండల పంచాయతీ అధికారిగా పనిచేసిన లక్ష్మారెడ్డి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీ ఎల్ ఎన్ గార్డెన్స్ లో ఈ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి ప్రజాప్రతినిధులు,నాయకులు పెద్ద ఎత్తున హాజరై లక్ష్మా రెడ్డి దంపతులను పూల మాల,నూతన వస్త్రాలు,శాలువ,మెమంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, నూడా ఛైర్మన్ కేశ వేణు, పోచారం శంభు రెడ్డి, మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జడ్పీ సీఈఓ సాయ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎడపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్రమాలపై విచారణ..

### గ్రామస్తుల ఆగ్రహం...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని నయా బాధి అంగడి బజార్లోని మూడో నంబర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన అక్రమాలపై చేపట్టిన విచారణపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గురువారం నాడు అంగన్వాడీ కేంద్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న సరుకులను స్థానిక యువకులు పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై బోధన్ సీడీపీవో పద్మ శుక్రవారం ముగ్గురు సూపర్వైజర్లను విచారణ కోసం పంపారు. అయితే, విచారణ తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం, పాలు,బాలామృతం వంటి సరుకులను అక్రమంగా తరలించిన అంశంపై విచారించ కుండా,అధికారులు తల్లులను పిలిచి తమకు సరుకులు సక్రమంగా అందుతున్నాయి అని సంతకాలు తీసుకోవడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. అసలు విషయం నుండి దృష్టి మళ్లించి, తూతూ మంత్రంగా విచారణ నివేదికను తయారు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సాధారణంగా, ఇలాంటి ఘటనల్లో అంగన్వాడీ కేంద్రంలో మిగిలిన సరుకులు, రోజువారీ లెక్కలను సరిచూడాలి. కానీ, అధికారులు ఈ పనులేవీ చేయకుండా తల్లుల సంతకాలు తీసుకోవడం సరికాదని వారు అంటున్నారు. సరుకులు అక్రమంగా తరలిస్తున్న యువకులను విచారించాల్సింది పోయి, తల్లులతో విచారణ జరపడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విచారణ మొత్తం అసలు విషయాన్ని నీరుగార్చేలా ఉందని, చివరికి దోషులు తప్పించుకునేలా జరుగుతోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విచారణ కోసం వచ్చిన సూపర్వైజర్లు మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. విచారణ నివేదికను సీడీపీవో పద్మకు అందజేస్తామని వారు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి నిష్పాక్షిక విచారణ జరపాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో తాత్సారం తగదు

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

### నవీపేట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి





టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటవెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన నవీపేట్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్,అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్,ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను,వెటర్నరీ సెంటర్,తహసిల్ ఆఫీసు తదితర కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా తహసిల్దార్,ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన రీతిలో దరఖాస్తుల పరిష్కారం జరగడం లేదని ఈ సందర్భంగా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ,అర్జీల పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోందని నిలదీశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

### సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెంచాలి

అంతకుముందు సీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్ ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, ఆయుష్ విభాగం, ప్రసూతి గది, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. సీ.హెచ్.సీ పనితీరు, నిర్వహణ, అందు బాటులో ఉన్న సదుపాయాలు, ఔషధాల గురించి ఆరా తీశారు. సీ.హెచ్.సీ ద్వారా రౌండ్ ది క్లాక్ సేవలు అందిం చాలని, సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెంచాలని, అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్ప కుండా నిర్వహించే పరీక్షలను నూటికి నూరు శాతం జరిగేలా పర్యవేక్షణ జరపాలని వైద్యాదికారులను ఆదేశించారు.

### చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

### మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలి

నవీపేట, దర్యాపూర్ లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. దర్యాపూర్ స్కూల్ ఆవరణలో నిరుపయోగంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చి వేయించాలని,ప్రహరీ గోడ,బాలికల టాయిలెట్స్ మరమ్మతులు తదితర మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని హెచ్.ఎంకు సూచించారు. బడికి ఆనుకుని నివాసాలు కలిగి ఉన్న పలువురు స్థానికులు పాఠశాల వెనుక భాగంలోని ఆవరణలో చెత్తా చెదారం, వ్యర్థాలు వేస్తున్నారని గమనించిన కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిని పిలిపించుకుని బడి ఆవరణను శుభ్రం చేయించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా...?

అక్కడి నుంచి కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను, ఇతర ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను సంద ర్శించి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులను పలకరించి, అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. క్రయ విక్రయాల వివరాలు ఈ-పాస్ వివరాలతో సరిపోల్చి చూశారు. ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని అధికారులు తెలిపారు. ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాల వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భ ధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకట రమణ, ఏ.ఓ నవీన్, వెటర్నరీ డాక్టర్ బి.నరేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రావు, ఫర్హతున్నీసా తదితరులు ఉన్నారు.

## బీసీ బిల్లు సాధనకు 72 గంటల దీక్షను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




బీసీ బిల్లు సాధన కోసం జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించ తలపెట్టిన 72 గంటల దీక్షను విజయవంతం చేయాలని యు టి ఎఫ్ జాగృతి నిజామాబాద్ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా దీక్షకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈనెల 4 నుంచి 7 వరకు హైదరాబాద్ లో ఇందిరా పార్కు వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని దీక్ష తలపెట్టారని, ఈ దీక్షను విజయవంతం చేయలని యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు, జాగృతి అధ్యక్షుడు సాల్వా చారి, అవంతి కుమార్, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బోనమెత్తుకున్న బహుజన బతుకమ్మ కవితమ్మ అని, సామాజిక ఉద్యమాల్లో సామాజిక అంశాల పట్ల తెలంగాణ జాగృతి ఆవిర్భావం నాటి నుంచే కవిత అగ్ర భాగాన నిలబడ్డారని, గతంలో అనేక అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో పోరాడారని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న అంశంపై నోరు మెదపడం లేదని, తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కవిత అన్ని జిల్లాల్లో బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు, అనేక ధర్నాలు, బిసి మేధావులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేషన్ కమిటీకి సమగ్ర నివేదికను సైతం అందజేయడం వల్లనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై చలనం వచ్చిందన్నారు. ఒకవైపు పార్లమెంటుకు బిల్లును పంపి మరొకవైపు ఆర్డినెన్సు ద్వారా రిజర్వేషన్లు అమలు చేస్తామనడంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రెండు జాతీయ పార్టీలు కలిసి బీసీల పట్ల ద్వంధ్వ వైఖరిని అవలంబిస్తున్నాయని అన్నారు. తక్షణమే బీసీలకు 42 శాతం రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ తో కవిత ఆధ్వర్యంలో 72 గంటల నిరాహార దీక్షను చేయనున్నారని, ఈ దీక్షను విజయవంతం చేయడానికి నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బిసి కులాలకు సంబంధించిన నాయకులు, పూలే ఫ్రెంట్ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు దర్శనం దేవేందర్, తెలంగాణ శంకర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి భరద్వాజ్, నాయకులు పంచ రెడ్డి మురళి, హరీష్ యాదవ్, ఆకాష్, శోభ, సరిత, రేఖ, రాణి, సంతోష్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు అజయ్,నాయకులు చంద్రకాంత్, మీసాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# "స్వయం ఉపాధి కల్పించేలా కంపెనీలు స్థాపించాలి"

### నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి

### తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డులు




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

పై చదువులలో ఉన్నత ర్యాంకులు సాధించినప్పటికీ ఉద్యోగాలు సాధించని పక్షంలో నిరాశ చెందకుండా సమాజానికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించే విధంగా కంపెనీలను స్థాపించాలని నిజామాబాద్ టౌన్ ఏసీబీ రాజా వెంకటరెడ్డి సూచించారు. తెలంగాణ విద్యార్థి ఉద్య మ వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు రమావత్ లాల్ సింగ్ ఆధ్వర్యంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 2024 – 25 అకాడమీ ఎక్సెలెన్స్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి నిజామా బాద్ జిల్లా ఎసిపి రాజా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతు ర్యాంకుల లక్ష్యంతో చదివితే విజయం మీ స్వంతం అయితుందని, ఉద్యోగం రాక పోతే నిరాశ చెందకుండా స్వయం ఉపాధి కల్పించేలా కంపెనీలు పెట్టాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అయితే ముఖ్యంగా యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచి ంచారు. అతిథులు జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి రవి కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్,బిసిడబ్ల్యూ నర్సయ్య,జిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి,అడ్వకేట్ ఆశ నారయణ తోపాటు పలువురు సాధారణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించ డాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థి సంఘ సభ్యులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి టీవియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ అధిక మార్కులు సాధిం చిన విద్యా ర్థులకు ప్రతి సంవత్సరం ఈ అకాడమీ ఎక్సెన్స్ అవార్డు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో టివియువి జిల్లా కన్వీనర్ అజయ్, సుభాష్, పవన్, సాయి సోను, సాయి తేజ, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల ఆకాంక్ష, విద్యార్థుల పోరాట ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాల

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజీని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తూ నిజామాబాద్ నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్ష, విద్యార్థుల పోరాట విజయమని తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీ రావడం జిల్లాలోని విద్యార్థులకే కాకుండా చుట్టుపక్కల ఉన్న జిల్లాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు టెక్నికల్, ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందుబాటులో ఉండాలని కొన్ని సంవత్సరాలుగా పిడిఎస్యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తూ వస్తున్నదన్నారు. నగరంలో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేసిందన్నారు. ఎమ్మెల్యే, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్లకు, విద్యాశాఖ కార్యదర్శి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ లకు, రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్లకు అనేకమార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఎట్టకేలకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయడం, వెంటనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్లకు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు, మీడియా మిత్రులకు ఉద్యమాభినందనలు తెలియజేసారు. ఇంజనీరింగ్ కోర్సులకు సరిపడా ఫ్యాకల్టీ, మౌలిక సదుపాయాలను కల్పించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు నసీర్, సృజన్, వివేక్, హర్షిత్, చరణ్ తేజ, శీను, సాయి, విజయ్, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 02-08-2025


# మధ్యాహ్న భోజన కార్మికుల 3వ రోజు దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గత 3 రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికుల రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. ధర్నా చౌక్ లోని దీక్షా శిబిరాన్ని ఏఐఎస్ఎఫ్, పౌర హక్కుల సంఘం, జన విజ్ఞాన వేదికల నాయకులు రఘురాం నాయక్, రవీందర్, నర్ర రామారావు దీక్షా శిబిరాలను సందర్శించి కార్మికుల పోరాటానికి తమ సంపూర్ణ సంఘీ భావాన్ని తెలిపారు. ఈ దీక్షా శిబిరానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అధ్యక్షత వహించగా ఆల్ గోట్ రవీందర్, నర్రా రామారావు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ పథకం కింద రాష్ట్ర ప్రభు త్వాల సహ కారంతో పేద విద్యార్థు లకు నాణ్యమైన పౌష్టికాహారం అంది ంచాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. మాటల్లో పౌష్టికాహారం పెట్టాలని చెబుతున్నా చేతల్లో ఆహారానికి అయ్యే ఖర్చులకు సంబంధించిన బిల్లులు చెల్లించ కుండా, నాణ్యమైన వస్తువులను ప్రభుత్వం సరఫరా చేయ కుండా ఈ పథకం కొనసాగటం కష్టతరమవుతుందన్నారు. ఒక విద్యార్థికి నాణ్యమైన భోజనం పెట్టాలంటే ఇప్పుడున్న ధరల నేపథ్యంలో 25 రూపాయలు ఖర్చు అవుతుందని పది రూపాయలతో ఏ రకంగా నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యమవుతుందో ప్రభుత్వం వివరించాలన్నారు. భోజనాన్ని వంట చేసి పెట్టే కార్మికుల వేతనాలను కూడా ప్రభుత్వం పెంచాలని,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన పదివేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని,కార్మికులకు అపాయం జరిగితే రక్షణ కోసం ఇన్సూరెన్స్ సౌకర్యం,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని,వారి గుర్తింపు కోసం యూనిఫారం గుర్తింపు కార్డులు ఇవ్వాలని,కార్మికులు అడుగుతున్న న్యాయమైన కోరికలను తీర్చాలని,వారు చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ దీక్షా శిబిరంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూని యన్ గౌరవాధ్యక్షురాలు సాయమ్మ, నాగలక్ష్మి, వనజ, గంగమని, స్వరూప, మున్ని బి,కవిత,కార్మికులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగానే ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు

### ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దశలవారీగా ఏఐఎస్ఎఫ్ చేపట్టిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేసిందని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థుల చిరకాల కోరిక అయిన ఇంజనీరింగ్ కాలేజ్ ను మంజూరు చేసిన ప్రభుత్వానికి రఘురాం ధన్యవాదాలు తెలిపారు. అలాగే వీలైనంత త్వరగా ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తేవాలని కోరారు. దానితో పాటు తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

## "రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలి"

### రోటరీ క్లబ్ జెమ్స్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు

### రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని రోటరీ ఆఫ్ క్లబ్ జెమ్స్ నిజామాబాద్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు అన్నారు. డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్న వేళ రక్తం అత్యవసర ఉపయోగాన్ని గ్రహించిన రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ వారు గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ వారి అభ్యర్థన మేరకు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 22 మంది క్లబ్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలలో గొప్పదని, రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ఆరోగ్యంగా ఉన్నవాళ్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి అత్యవసర సమయంలో అవసరమున్న వారి ప్రాణాలు కాపాడాలని కోరారు. అయితే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాల నుంచి నిరంతరంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ రెడ్ క్రాస్ సొసైటీకి, గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ కు బ్లడ్ యూనిట్స్ అందించడంలో మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంజ్ రమేష్, సభ్యులు లస్కర్ శంకర్, రంజిత్ సింగ్ ఠాకూర్, తాటిపాముల సూర్య ప్రకాష్, డాక్టర్ కులకర్ణి, సంతోష్, పంచవటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు రూ.26వేలకు పెంచాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు టీయుసీఐ ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు,కనీస పెన్షన్ రూ.9 వేలు అమలు చేయాలని,రెగ్యులరైజ్ చేయాలని,నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై,పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్కు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంటాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో తక్కువ వేతనాలు అమలవు తుండడం సిగ్గుచేటన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు,కనీస పెన్షన్ రూ.9వేలు అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పనిగంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీయూసీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్,ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని,కానీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. కేజీబీవీ,మోడల్ స్కూల్ హాస్టల్స్, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లు,మున్సిపల్,గ్రామపంచాయతీ,మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కనీస వేతనాల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులను దగా చేయాలని చూస్తే గత కేసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. కార్మికుల ఆవేదన ఆందోళన రూపంగా మారకముందే ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవెంకన్న, డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్ జిల్లా కోశాధికారి సాయరెడ్డి జిల్లా నాయకులు మురళి, లింగం, కిరణ్, రవి, రాజేశ్వర్, హేమలత, సుమలత, శారద, శివకుమార్, లక్ష్మీ, రజిని, నవనాథ్, శ్రీనివాస్, లాలయ్య, గంగాధర్, మహేష్, శ్రీధర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## "సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయం"

### జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్

### సోషల్ సర్వీస్ ఫీల్డ్ వర్క్ ప్రాజెక్టు పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యార్థి దశనుంచే సామాజిక బాధ్యత కలిగించేలా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్, ట్రస్మా కార్యవర్గం కలిసి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు సేవా కార్యక్రమాలపై అవగాహన సోషల్ సర్వీస్ ఫీల్డ్ వర్క్ ప్రాజెక్టుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ మాట్లాడుతూ ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే కార్యక్రమాలు అందరికి స్ఫూర్తివంతమైనవని అన్నారు. అలాగే విద్యార్థులకు చిన్నప్పటినుంచే సేవా మార్గం వైపుగా నడిపించే దిశగా పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కల్పించటం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చైతన్యవంతులౌతరన్నారు. అనంతరం ట్రస్మా కార్యవర్గం జయసింహా గౌడ్ మాట్లాడుతూ తమ వంతు సహకారం ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. అలాగే ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానందం మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించటం ద్వారా మంచి ఆలోచన సన్మార్గం వైపుగా సామాజిక బాధ్యతతో విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్, ఐలేని సంతోష్, ట్రస్మా కార్యవర్గం నర్సింహ రావు, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనలో మెలగాలి

### వీరశైవ ధర్మం మానవ ముక్తికి శివపథం

### బోధన్ లో కాశీ పీఠ జగద్గురు డా.చంద్రశేఖర శివాచార్య



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని జ్ఞాన సింహాసనాధీశ్వరులు శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ 1008 కాశీ పీఠ జగద్గురు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహా స్వామీజీ పేర్కొన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఏక చక్ర నగర్ కాలనీలో గల సోమశేఖర రాజేంద్ర వడియార్ మండలంలో వీర శైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా కాశీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ 1008 డా.చంద్రశేఖర్ మహా స్వామిజీ విచ్చేసి ప్రవచనం చేశారు. వీరశైవ ధర్మం ఆచారానికి మించిన తత్వం, మానవ ముక్తికి శివపథం అని సనాతన ధర్మ విభాగాల్లో వీరశైవతం ఒక విశిష్టమైన తత్వదార్శనిక పంథాగా విస్తరించిందన్నారు. ఇది కేవలం భక్తిమార్గమో,ఆచారప్రధానత కలిగిన సంప్రదాయమో కాదని, శివత్వాన్ని అనుభవించేందుకు జీవితాంతం ఆచరించాల్సిన శాశ్వత దారిగా వీరశైవ ధర్మం నిలిచిందని పేర్కొన్నారు. వీరశైవులు వ్యక్తిగతంగా "ఇష్టలింగ" ధారణ ద్వారా శివతత్వాన్ని తమ హృదయంలో నిలుపుకుంటారని తెలిపారు. నిత్య లింగార్చన,భస్మధారణ వంటి ఆచారాలు కూడా తాత్వికంగా "శరీరమే మందిరం,శివుడే అంతరాత్మ"అన్న భావనను ప్రతిబింబిస్తాయన్నారు. "ఓం నమఃశివాయ" అనే శివ పంచాక్షరి మంత్ర జపం లేదా "శివ" ద్వయాక్షర నామస్మరణే ముక్తికి మార్గమని వీరశైవ సిద్ధాంతం చెబుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వేద వేదికులు మల్లికార్జున స్వామి బృందం, అజయ్ వడియార్ దేష్ముఖ్, వెంకటేశ్వరరావు దేశాయ్, శ్యామ్ రావు,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన...

### ఐదు నెలల జీతాల కోసం నిరసన...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు,ఇతర బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఆందోళన చేపట్టారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని కార్మికులు హెచ్చరించారు. ఈ మేరకు ఎడపల్లి మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట సీఐటీయూ, మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఎడపల్లి మండల కన్వీనర్ జంగం గంగాధర్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, తొమ్మిది నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు, ఐదు నెలల పెండింగ్ వేతనాలు, కూరగాయలు,ఇతర కిరాణా సామాన్ల బిల్లులు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. బిల్లులు సకాలంలో రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొందరు తమ బంగారు నగలు, పుస్తెలతాడులు తాకట్టు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని గంగాధర్ తెలిపారు. పాఠశాలల్లో పిల్లలకు మంచి భోజనం అందించాలనే సదుద్దేశంతో కార్మికులు కష్టపడుతున్నా, ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సమస్యను రెండు మూడు రోజుల్లోగా పరిష్కరించి, పెండింగ్ బకాయిలను చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆగస్టు 6న హైదరాబాద్లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చామంతుల లక్ష్మి, ఇతర కార్మికులు దేవర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ మహాగర్జన సభను విజయవంతం చేయాలి :సుజాత సూర్యవంశీ




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికల హామీలను గుర్తు చేశారు. పింఛన్లను వెంటనే పెంచాలని, కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆగస్టు 13న హైదరాబాద్లో జరగబోయే "చలో హైదరాబాద్ మహాగర్జన" సభను విజయవంతం చేయాలని సుజాత సూర్యవంశి వికలాంగులకు, చేయూత పింఛన్దారులకు పిలుపునిచ్చారు. ఈ సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వం వహిస్తారని ఆమె తెలిపారు. అలాగే,ఈ నెల 5న ఆర్మూర్లో జరగబోయే మహా గర్జన సన్నాహక సదస్సును కూడా విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, వికలాంగులకు పింఛన్ను రూ. 6,000కు,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో సహా ఇతర చేయూత పింఛన్లను రూ. 4,000కు పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. కండరాల క్షీణతతో బాధపడేవారికి రూ.15,000 ఇవ్వాలని కూడా కోరారు. పింఛన్లు పెంచడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల కాకపోతే తన పదవికి రాజీనామా చేయాలని సుజాత సూర్యవంశి డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వంతో తేల్చుకోవడానికి, ఆగస్టు 13న హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న పింఛన్దారుల మహాగర్జన సభకు ప్రతి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల మారుతి మాదిగ, ఎంఎంఎస్ జిల్లా సీనియర్ నాయకురాలు పిల్లన గొయిల సావిత్రి ప్రధాన కార్యదర్శి పెరవలి నాగభూషణం,తాడెం అబ్బయ్య, ఎంఎస్పీ నియోజకవర్గ నాయకులు జాధవ్ ఫకీర నాయక్, ఎంఎస్పీ నాయకులు రమణ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండ్ర పాండు మాదిగ, ఉపాధ్యక్షులు పోతనపల్లి ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఏపీఎం గా బాధ్యతలు చేపట్టిన సరిపెల్లి అశోక్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల సమైక్య ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు జాజిరెడ్డిగూడెం మండలానికి బదిలీ పై వెళ్లడంతో ఆ స్థానంలో ఏపిఎంగా సరిపెల్లి అశోక్ కుమార్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. అశోక్ కుమార్ ఏపిఎం మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో మహిళా సంఘాల సభ్యులు ఏదైనా సమస్య వస్తే తమ వద్దకు తీసుకురావాలని సమస్య పరిష్కారం కృషి చేస్తానన్నారు. సిబ్బంది కూడా విధి నిర్వహణలో సమయపాలన దిశగా ప్రతి ఒక్కరు రావాలని ఆయన సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
02-08-2025


# "జిల్లా ప్రజలకు ఆంక్షలు విధించిన పోలీసు శాఖ"

**ఈనెల 1 నుంచి 15 వరకు అమలులో**

**పలు ఆంక్షలు**

**నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన**

**చర్యలు తప్పవు**

**వివరాలు వెల్లడించిన నిజామాబాద్ పోలీస్**

**కమిషనర్ పి. సాయి చైతన్య**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పోలీసు శాఖ వెలువరించిన నిబంధనలను నిజామాబాద్ జిల్లా ప్రజలు తూ.చ తప్పకుండా పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు. ఇందులో భాగంగా విగ్రహాల ప్రతిష్టాపన ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదని, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్ ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట రాదన్నారు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ అనుమతులు తప్పనిసరిగా పొంద వలసి ఉ ంటుందన్నారు. శబ్ద కాలుష్యం నియంత్రణ విషయంలో ఎక్కువ శబ్దంతో డి.జే లను ఏర్పాటు చేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధించబడింది అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా సౌండ్ సిస్టం ఏర్పాటు కోసం పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఊరేగింపులు, సభల నిర్వహణ విషయానికొస్తే ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు, సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేధించబడిందన్నారు . ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుంచి ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి, 500 మందికంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలన్నారు. సార్వజనిక ప్రదేశాల్లో నియమాలలో మాల్స్, సినిమా థియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలన్నారు. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలని పూజించారు. డ్రోన్ల వినియోగం పై ఆంక్షలు విధించిన విషయాన్ని గుర్తు చేస్తూ డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపధ్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు, ఏవియేషన్ అధికారుల నుంచి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుంచి అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పాస్పోర్టు, వీసా రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి అందించాలన్నారు . ఎవరైనా అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. " ఎ " సర్టిఫికెట్ ఉన్న సినిమాల వీక్షణం విషయంలో నిజామాబాద్ జిల్లాలో " ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్ ను అనుమతించరాదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేదం.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత, అసభ్యకంమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తునన్నాయన్నారు. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు చికాకు, ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుందన్నారు. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. పైన తెలియజేసిన నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు, ఎస్.ఐలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అధికార ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఈనెల 1 నుంచి 15 వరకు అమలులో ఉంటుందన్నారు. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్న వైద్య సేవలు వారి ఆధీనంలో ఉన్న ఉపకేంద్రాలతో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని దీపక్ నగర్ లో గల ప్రభుత్వ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభావిత ప్రాంతాలలో, మున్సిపల్ వార్డులో వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా వైద్యాధికారులు పట్టణ మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ, కీటక జనత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటివి ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బంది వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేటి నుండి ఏడు రోజులపాటు బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని రిజిస్ట్రేషన్ పాఠశాలలను సందర్శించి, వైద్య శిబిరాలు నిర్వహించాలని, వంటగదిని, వంట సామాగ్రిని పర్యవేక్షణ చేసి తగు సూచనలు చేస్తూ, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ నెలరోజులు గర్భవతుల ఈటీడీ లు నమోదు చేసుకొని, రోజువారిగా సమీక్ష చేసుకోవాలన్నారు. సంక్రమణ వ్యాధులు ప్రబలకుండా 30 సంవత్సరాలు పైబడిన వారి అందరికి వైద్య పరీక్షలు చేయడం, వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం, ఎల్లప్పుడు మందులు అందుబాటులో ఉంచుకోవడం పాటించాలన్నారు. మీ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో అందిస్తున్న అవగాహన కార్యక్రమాలు, ఐఇసి కార్యక్రమాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ మానస, డాక్టర్ జాన్వీ, సురేఖ, మోహన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వెంకట సాయి లు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య రాజకీయ రణభేరి సభ జయప్రదం చేయాలి

**రాజకీయాల్లో మేము సైతం అంటున్న ఆర్యవైశ్యులు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీ చేస్తాం**

**మహేందర్ నాగారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నాగారం మండలం లో ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై ఆగస్టు 3న హైదరాబాదులో ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాగారం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మహేందర్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తమ హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర జనాభాలో మూడు శాతం ఉన్న ఆర్యవైశ్యులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్య జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆర్యవైశ్యులు స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల్లో పోటీ చేయాలనే సూచించారు. అని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో సీట్లు కేటాయింపులు ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించే అంతవరకు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈనెల ఆగస్టు 3న జరిగే వైశ్య రాజకీయ రంగేళి సభను ఆర్యవైశ్యులంతా ఐక్యంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బుక్క శ్రీనివాస్,శివాజీ, శివప్రసాద్, నాగయ్య, యాదగిరి, రమేష్,వెంకన్న, శ్రీనివాస్, శ్రీరంగం,సంతోష్, యాదగిరి, పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ ఇంటిని చూసి ఛలించి పోయిన ఎమ్మెల్యే సామెల్

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి పట్టణంలో గత రెండు మూడు రోజుల నుండి బీద కుటుంబం వారికి గుంట భూమి కూడా లేక ఇల్లు లేక చాలా దినస్థితిలో ఉన్నారని సామాజిక మాధ్యమాలలో వార్త కథనాలను చూసి వారి పరిస్థితులను చూచి వారి ఇంటికి వెళ్లి ఓకే చిన్న ఇంట్లో నాలుగు కుటుంబాలు నివసిస్తున్నారని చలించిపోయి వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు తక్షణమే వారికి మంజూరు చేయాలని ఎంపీడీవో కు ఆదేశాలు జారీ చేశారు. ఆ కుటుంబం కూలి నాలి చేసి వారి భర్తలు డ్రైవర్ ప్రైవేటు గా చేసుకుంటూ వారి కుటుంబాలను పోషించుకుం టున్నామని వారి గోడు ఎమ్మెల్యేకు చెప్పుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క పేదవానికి ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని చెప్పి ఆ మాటను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.వీరితో పాటు మరొక కుటుంబం పక్కనే మామిడి విజయ భర్త శ్రీను వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. మీరు పది సంవత్సరాల నుండి ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూసిన రోజులు ఇక మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని వారికి భరోసా ఇచ్చారు.వారు అధికారితో మాట్లాడుతూ తుంగతుర్తి పట్టణంలో బలిసిన వారికి ఇల్లు ఇవ్వద్దని వారికి సూచించారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అధికారులను ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులను గట్టిగా మందలించారు. ఎలాంటి అవకతవకలు ఉన్న ఆస్తులు ఉన్న గతంలో వారిపై ఇందిరమ్మ ఇల్లు ఉన్న వాటన్నింటినీ రద్దు చేయాలని అధికారులకు సూచించారు. అక్కడే ఉన్న ఆ బీద కుటుంబం ఎమ్మెల్యే సామెల్ కు సీఎం రేవంత్ అన్నకు కృతజ్ఞతలు తెలిపిన మహిళలు,ఏది ఏమైనప్పటికీ బీదవారికి ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా ఇస్తామని వారికి భరోసా ఇచ్చారు.అందరూ మంచిగా కష్టపడి కుటుంబాలను పోషించుకోవాలని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఎన్ ఎస్. యు. ఐ నాయకులు కొండరాజు, సమిధాన్ కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కలకోట్ల మల్లేష్, మంగళపెల్లి నాగరాజు,అజయ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, మండల నాయకులు గంగరాజు,జలంధర్,కటకం సూరయ్య, వెంకన్న, మల్లెపాక సుమన్, బొంగూరి రమేష్, బొంకూరి నాగయ్య, మరికంటి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పురుషులతో సమానంగా విధులు నిర్వహించాలి

**ఫంక్షన్ వర్టికల్స్ లోని అన్ని విధులు చేయాలి**

**ఆర్బివిఆర్ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పోలీస్ విధులలో పురుషులు, స్త్రీల విధులు అని వేర్వేరుగా లేవని, పురుషులతో సమానంగా విధులు నిర్వహించడానికి మహిళ పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ ఆర్బివిఆర్ఆర్ డైరెక్టర్, అడిషనల్ డిజి అభిలాష్ బిస్త్ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆమె జిల్లాలోని సిసిసి నస్పూర్ సింగరేణి కాన్ఫరెన్స్ హాల్లో రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి, ఏసిపి, ఎస్హెచ్ఓ, మహిళా పోలీస్ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె డిసిపి, ఏసిపి, ఎస్హెచ్ఓ, మహిళా పోలీస్ సిబ్బందితో విధులు, పోస్టింగులు, సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న విధుల గురించి, పని చేయు ప్రదేశాలలో సమస్యలు, కుటుంబ తరపున ఏమైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలీస్ శిక్షణ సమయంలో పురుషులతో సమానంగా శిక్షణ ఉంటుందని, అక్కడ అందరు సమానంగా భావిస్తారని, క్షేత్రస్థాయి విధుల్లో మాత్రం అలా చేయడం లేదన్నారు. పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, రికార్డ్ వర్క్, ఇతర పోలీస్ స్టేషన్లో విధులతో పాటు బయట డ్యూటీలు, కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పాట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్టు డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీలు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీలు, బందోబస్తు డ్యూటీలు పురుషులతో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల విషయంలో ఎప్పుడూ తప్పకుండా నీట్ టర్న్ అవుట్ మెయింటైన్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లో స్కూటీలు ఏర్పాటు చేయాలని, మహిళా సిబ్బందికి సైతం డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల జోన్ సీఐ లు, ఎస్ఐ లు, మహిళా ఎస్ఐ లు, పోలీస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కృషి సఖిల కోసం జైతాపూర్‌లో అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





జాతీయ ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని 10ఎంపికైన మండలాల నుండి వచ్చిన 20మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ (కృషి సఖిలు) కోసం జైతాపూర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. జూలై 28 నుండి ఆగస్టు 3వరకు ఆత్మ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరుగుతుంది.ఈ సదస్సులో మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై పూర్తి అవగాహన పొందుతారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండలం, జైతాపూర్ గ్రామంలోని రైతు పాపారావు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో జీవామృతం తయారీపై వారికి ప్రత్యక్షంగా ప్రదర్శన ఇచ్చారు. స్వయం సమృద్ధి సాధించడానికి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంలో ఈ సదస్సు ఎంతగానో తోడ్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ శిబిరం ఏడీఏ దైవ గ్లోరీ, వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్, ఆత్మ బీటీఎం భరత్ కుమార్, రైతు పాపారావు, మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన కృషి సఖి మహిళలు పాల్గొన్నారు

# ఎడపల్లి మండలంలో డ్రైడే,పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే,ఫ్రైడే పారిశుద్ధ్య పనులను డిప్యూటీ సీఈఓ,మండల స్పెషల్ ఆఫీసర్ సాయన్న ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ మన్మోహన్ శాస్త్రిలు పర్యవేక్షించారు.గ్రామంలో పరిశుభ్రతను మెరుగు పరచడానికి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా, అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు డ్రైడే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని, తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చని తెలియజేశారు. ఈ ఆరోగ్య కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు ప్రజలను కోరారు.అనంతరం, గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కూడా అధికారులు సందర్శించారు.నిర్మాణ పనుల పురోగతిని, నిర్మాణ ప్రమాణాలను, నాణ్యతను పరిశీలించారు.లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార ్యక్రమంలో గ్రామ సెక్రటరీ రాజు, పంచాయతీ సిబ్బందితో పాటు ఇతర పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నిర్దేశిత లక్ష్యాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

### జిల్లా అధికారులతో సమీక్షలో
### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఒక్కో మండలం వారీగా చర్చిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు,రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు, ఆయిల్ పాం సాగు, ఎరువుల పంపిణీ,వన మహోత్సవం, ఆహార భద్రత కార్డులు, గ్రామీణ అభివృద్ధి, నీటి పారుదల, తాగునీటి సరఫరా, ఖరీఫ్ సాగు, పంచాయతీ రాజ్,మహిళా శిశు సంక్షేమం, విద్యుత్ సరఫరా, రోడ్లు - భవనాలు,విద్య, వైద్యం, భారీ వర్షాలు కురిసిన సమయాలలో చేపట్టాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవా ల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు, రెసి డెన్షియల్ స్కూల్స్, హాస్టళ్ళు, అంగన్వాడి, ఆసుపత్రులు వంటి వాటికి సంబంధించిన అసంపూర్తి భవనాలను గుర్తించి, యుద్ధప్రాతి పదికన పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకో వాలన్నారు. చిన్నచిన్న కారణాల వల్ల పనులు పెండింగ్ లో ఉండకూడదని, ఒక్కో శాఖ వారీగా మండల స్పెషల్ ఆఫీసర్లు దృష్టిని కేంద్రీకరిస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రభుత్వ బడులలో ఇంకనూ అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు సమర్పించేలా చూడాలన్నారు. మండల వనరుల కేంద్రం భవనాల నిర్మాణాల కోసం ఇప్పటికే స్థల కేటాయింపులు



పూర్తయిన చోట పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత కలిగిన పనులను వేగవంతంగా జరిపించాలని, అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పర్యవేక్షణ జరపాలి

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపకపోతే అలాంటి వారి నుంచి రాతపూర్వకంగా లేఖలు తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఆ ఇళ్ళను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తున్న దృష్ట్యా లబ్దిదారులు అందరూ త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా క్షేత్రస్థాయి సిబ్బందిచే నిరంతర పర్యవేక్షణ చేయించాలని అన్నారు. ఆయా నియోజకవర్గాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించాలని అన్నారు. పదిహేను రోజులలో రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని గడువు విధించారు.

### ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ హితవు పలికారు. నిర్దేశిత లక్ష్యానికి మించి జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా వారిని చైతన్యపర్చాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా చేకూరే ప్రయోజనాలను, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, గిట్టుబాటు ధర తదితర విషయాలను వివరిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని, నిర్ణీత లక్ష్యానికి మించి రైతులు ఈ పంట సాగు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీ కరించాలని అన్నారు. ఇదిలాఉండగా, జిల్లాలో వానాకాలం పంట సాగుకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే అన్ని ప్రాంతాలలో యూరియా, ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. అన్ని విక్రయ కేంద్రాలు, గోడౌన్ ల వద్ద ఎరువుల నిల్వల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులను దారి మళ్లిస్తే రైతులు, ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా సూచించాలని అన్నారు. పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ఆధ్వర్యంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను, సత్వరమే పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అయినందున, కొత్త కార్డుల కోసం, సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటవెంట పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమించాలి

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 1నుండి9వరకు జిల్లాలో గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు,ప్రదర్శనలు జరుపండి



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆగస్టు9ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని కోరుతూ ఈరోజు జిల్లా కేంద్రంలో గల సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ ఆఫీసు లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏ ఎల్ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం జరుపాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది,పేరుకి మాత్రం ఆదివాసీ దినోత్సవం జరుపాలని,ఆదివాసీలకు అన్నిరకాలుగా అండగా ఉంటున్నామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. ఈదేశానికి మూలవాసులైన ఆదివాసీల సాంప్రదాయాలు, సంస్కృతులు వేరుగా ఉంటాయి.వేల సంవత్సరాలుగా అడవులలో భయంకరమైన క్రూర మృగాల మధ్యన జీవనం సాగిస్తు కొండలలో,కోణలలో పొడు వ్యవసాయం చేసుకుంటూ అడవి బిడ్డలుగా జీవిస్తున్న ఆదివాసీలను అడవులనుండి వెళ్లగొట్టే కుట్రలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో 46రకాలకు పైగా ఖనిజ సంపదలు ఉన్నాయి,ఈ ఖనిజ సంపదను బడావ్యాపారాస్తులకు,కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం అడవులనుండి వెళ్ళగొట్టే కుట్రలు చేస్తుంది. అందులో భాగంగానే ఆదివాసీలకు అండగా ఉన్న విప్లవకారుల ను నక్సలైట్ల పేరుతో భూటకపు ఎన్ కౌంటర్ లో పాలక వర్గాలు కాల్చి చంపుతున్నారన్నారు.అందుకే ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ,ఆదివాసీల హక్కుల రక్షణకై ఆదివాసీల ఐఖ్యంగా ఉద్యమించాలని,అందులో భాగంగానే ఆగస్టు1నుండి9వరకు జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (IFTU)రాష్ట్ర ఉపాధ్యక్షులు SK. మదార్. IFTU జిల్లా నాయకులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి. సట్ల యాకయ్య. నాయకులు బాలు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలో వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, ఆహారం నాణ్యత, పరిసరాలు, ఆరోగ్య కేంద్రంలో వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భం దాల్చిన మహిళలకు పాటించవలసిన జాగ్రత్తలు, సమయానుసారంగా చేసుకోవలసిన



పరీక్షలపై అవగాహన కల్పించాలని, పోషకాహార లోపం, రక్త హీనత ఉన్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఆరోగ్య స్థితి సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం చేసుకోవాలని గర్భిణులకు వివరించడంతో పాటు సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ తాండూర్ మండల కార్యదర్శిగా 4వ సారి కొండు బానేష్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని తాండూరు మండల సిపిఐ మండల కార్యదర్శిగా కొండు బానేష్ నాలుగోసారి ఎన్నికయ్యారు. జిల్లాలోని తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో శుక్రవారం తాండూరు మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇక సమావేశాన్ని ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు బయ్య మొగిలి లు హాజరై, మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా కొండు బానేష్, సహాయ కార్యదర్శులుగా నరాల ప్రహ్లాద్, మలిశెట్టి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వాసాల నాగరాజు, కోశాధికారిగా పట్టి శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతుల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యుడు సాలిగామ సంతోష్, నాయకులు ఇందారపు రాజేష్, ఎడ్ల గోపాల్, దాసరి లక్ష్మి, కామెర దుర్గయ్య, కొండ సాయికుమార్, మెట్టుపల్లి ధర్మయ్య, భోగి కృష్ణ, ఎలిగేటి భీమేష్, మీసాల సన్యాసి, కొడిప్యాక భాస్కర్, కరబోయిన కళ లు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లల భద్రత, భరోసా కోసమే షీ టీమ్స్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం సభ్యులు తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలోని విద్యార్థినీలకు షీ టీం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రావణ్, శ్రీలత, హాస్టల్ వార్డెన్ చందన, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆర్బివిఆర్ఆర్ డైరెక్టర్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధి శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆర్బివిఆర్ఆర్ డైరెక్టర్, అడిషనల్ డిజి అభిలాష్ బిస్త్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకొన్న ఆమెను ముందుగా జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఎస్ఐ సంతోష్ లు మొక్కలు అందజేసి, ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏఆర్ మహిళా సాయిధ దళ సిబ్బంది నుండి ఆమె గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి, రిసెప్షన్ డ్యూటీలు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి, బాధితులు వచ్చినప్పుడు ఏ విధంగా వారిని రిసీవ్ చేసుకుంటున్నారు, వారి సమస్యలు ఏ విధంగా తెలుసుకుంటున్నారని అడిగి తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్ లోని రూమ్స్, లాకప్, విమెన్, మెన్ బ్యారక్ పరిసరాలను, వాష్ రూమ్ లను పరిశీలించారు. టెక్నికల్ రూం,సిసి కెమెరాలను పని తీరు గురించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి, వారి విధులకు సంబంధించిన సూచనలు చేస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం,బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి,సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, వాతావరణం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వసతుల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఆర్ఐ సంపత్ శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, లక్ష్మి ప్రసన్న లు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు మంజూరీ పత్రాల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



నాగులవంచ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరీ పత్రాలను పంపిణీ చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి బుద్దే.చిరంజీవి గ్రామ పంచాయతీ పరిధిలో గల రెండు రేషన్ షాపుల పరిదిలో గల 177 మంది లబ్ధిదారులకు గాను మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో శంకర్ రెడ్డి గురు స్వామి అకాల మరణం..

### నివాళులు అర్పించి, సంతాపం ప్రకటించిన రాజేశ్వర్ రావు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

మూసాపేట్ అంజయ్య నగర్ లో నివాసముంటున్న పంచ గిరీష భక్త సమాజ్ సభ్యులు మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి శిష్యుడు శంకర్ రెడ్డి గురు స్వామి తీవ్ర అస్వస్థతకు గురై కొద్దిసేపటి క్రితం గుండెపోటుతో అమోర్ హాస్పిటల్ నందు హఠాత్ మరణం (అకాల మరణం) చెందారు. విషయం తెలిసిన వెంటనే అఖిలభారత అయ్యప్ప స్వామి భక్త సంఘం అధ్యక్షులు మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అమోర్ హాస్పిటల్ ను సందర్శించి శంకర్ రెడ్డి పార్థివ దేహాన్ని చూసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి శంకర్ రెడ్డి అకాల మరణం పట్ల చింతిస్తూ సానుభూతి ప్రకటించి సంతాపం తెలియజేశారు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
02-08-2025


# తుంగతుర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

- 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన
- 12 లక్షల వ్యయంతో అంగన్వాడి కేంద్రం శంకుస్థాపన
- తుంగతుర్తిని అభివృద్ధిలో...తుంగలో తొక్కిన బిఆర్ఎస్
- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో నూతనంగా ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో చేపట్టిన అంచనా విలువ 12 లక్షల రూపాయలతో అంగన్వాడి కేంద్రం శంకుస్థాపన అదేవిధంగా నూతన గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేయడం జరిగిందని శాసనసభ్యులు మందుల. సామెల్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని నిరుపేదలకు బీద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశ పెడుతూ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. గత పది సంవత్సరాల నుండి మా నియోజకవర్గంలో పేదవారికి ఇల్లు కట్టిస్తామని చెప్పి మాయ మాటలు చెప్పిన మాజీ సీఎం కెసిఆర్ కి దక్కింది అన్నారు. మా నియోజకవర్గంలో కొన్ని మండలాలలో ఏడు ఎనిమిది సంవత్సరాల క్రితం ఇండ్లను కట్టి కట్టిన ఇండ్లను ఇంతవరకు పేదవారికి పంచలేదని ఇంకా ఏమి మొఖం పెట్టుకొని లోకల్ బాడీలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ,స ర్పంచ్ లలో ఎలా మీకు ఓట్లు వేస్తారని ఆయన దుయ్యబట్టారు. ఇక రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని 50 వేల రూపాయలు కూడా చేయకపోవడంతో రైతులు అప్పుల పాలు అయ్యారని అన్నారు. గత పది సంవత్సరాలు రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి ఇంటికి సన్నబియ్యం,ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున అందిస్తున్నామని నూతన రేషన్ కార్డులు కూడా ఇస్తున్నామని నిరంతర ప్రక్రియగా ప్రజలకు పంపిణీ జరుగుతుందని ఎలాంటి సందేహం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసీసీ జిల్లా నాయకులు గుడిపాటి నర్సయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీడీవో శేషు,.మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న.ఎన్ ఎస్. యు. ఐ యువజన నాయకులు కొండరాజు, మంగళపల్లి నాగరాజు, కలకొట్ల మల్లేష్,తుంగతుర్తి మండల బంజారా అధ్యక్షులు సోమ్లా నాయక్, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయిలను చెల్లించాలి

## బిఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు

## బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం సింగరేణి బకాయిలను తక్షణమే చెల్లించాలని అఖిల భారత కాదన్ మజ్దూర్ సంఘం అనుబంధ సంస్థ కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎమ్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోల్ ఇండియా బొగ్గు గనుల్లో అమలవుతున్న కార్మిక సంఘాల ప్రాధాన్యత విధానాన్ని సింగరేణి లో అమలు చేయాలని, ఎన్నికలు నిర్వహించకుండా ప్రాధాన్యతపరంగా మొదటి ప్రాధాన్యత కార్మిక సంఘం, రెండవ ప్రాధాన్యత కార్మిక సంఘం మూడవ ప్రాధాన్యత గల కార్మిక సంఘాలుగా ఏర్పాటు చేసే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని బొగ్గు కంపెనీలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50 శాతం వరకు కంపెనీ రెగ్యులర్ ఉద్యోగులతో జరిగేలా చర్యలు తీసుకోవాలని, బొగ్గు కంపెనీలలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలని, సింగరేణిలో అన్ని జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిపి ప్రచార కమిటీ, అభివృద్ధి కమిటీ, రక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తూ ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి చర్చించాలన్నారు. యాజమాన్యం పక్షపాత ధోరణి విడనాడాలని, కంపెనీ పరిపాలనను మెరుగుపరచాలని కోరారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి హక్కుల సాధనకు బిఎంఎస్ ఆధ్వర్యంలో జూలై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు కార్మిక, ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాసరాజు, మాదాసి రవీందర్, కేంద్ర కార్యదర్శి దొనికెల రమేష్, ఏరియా ఉపాధ్యక్షులు గుర్రం ప్రదీప్ కుమార్, అచ్చ ప్రదీప్ కుమార్, మూదం కిషన్ లు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల పిల్లలకు ఆట వస్తువులు బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - గార్ల



గార్ల మండలం పరిధిలోని స్థానిక పినిరెడ్డిగూడెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గుగులోతు కిరణ్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు ఆట వస్తువులను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ పాఠశాలలో చదివే పిల్లలకు తమ ఉజ్వలమైన భవిష్యత్తుపై సమాజ శ్రేయస్సు పట్ల బాధ్యతతో ప్రభుత్వ బడులో పిల్లలకు చదువుతోపాటు కూడా ఆటలపై ఆసక్తికరంగా చూపే విధంగా తమ టాలెంటును నిరూపించుటకు నా వంతుగా పిల్లల పై ఆట వస్తువులను బహుమతిగా అందజేశానని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో చదివేపిల్లలు ఉపాధ్యాయులు చదువుతోపాటు కూడా మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా ఉండడానికి ఆట వస్తువులను వారి బంగారు భవిష్యత్తుపై బాటలు వేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతు, ఉపాధ్యాయులు భాస్కర్, అనిల్, గూగులోత్ కిరణ్ , ఈరా, శోభ రాణి, వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలోని చిన్న మండవ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన లో భాగంగా మొగిలి రాధ కు మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇళ్లకు. నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్ శంకుస్థాపన చేయటం జరిగినది. ఈ కార్యక్రమానిలో భాగంగా గ్రామస్థులు జవ్వాజి అంజయ్య , మొగిలి అద్దయ్యా ,కాశిమాల ఇస్సాకు ,మొగిలి గోపయ్య , పాస్టర్ తంగిరాల డానియెల్ , మొగిలి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ముప్పారపు వెంకాయమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్ బాబు,చింతకాని పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, రహీం తుల్లా, బండి వెంకటేశ్వర్లు, కొలుకుల వెంకటేశ్వర్లు, బంధం నాగేశ్వరరావు, ఆకుల చంద్రయ్య ,చింతకాని గ్రామ నాయకులు హాజరు కావడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రైల్వే కాలనీ గ్రామంలో ప్రజా ప్రభుత్వం లో మంజూరు ఇందిరమ్మ ఇల్లులు,కాంపెల్లి వసంత, గంట వినోద, గంధం రాజ్యలక్ష్మి,షేక్ యాకుబ్ బీ, ఇల్లులకు మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరిరావు,గంధం వెంకటరత్నం,ఆలస్యం నర్శయ్య, కార్యదర్శి ఉపేందర్ గారు పాల్గొని శంకుస్థాపన చేశారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా, కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి పల్లె దవాఖానాలో విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గంగిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, పథకం లబ్ది పొందిన లబ్దిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు అవుతాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, పరిసరాలతో పాటు అదనపు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జగన్నాధపురంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం కొలువు దీరినందున. మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజా పాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు జారీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డులు కలిగించాలని. అదనపు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగినది.గ్రామ ప్రజలు చాలా సంతోషంతో నూతన రేషన్ కార్డులు ఇచ్చినందుకు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డికి ఉప ముఖ్య మంత్రివర్యులు బట్టి విక్రమార్క, మంత్రివర్యులు ఉత్తమో కుమార్ రెడ్డి కికృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి చింతకాని సీనియర్ కాంగ్రెస్ పార్టీ బందెల నాగర్జున, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ మాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు. తోటకూరి హరీష్ ,తాళ్లూరి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, ఉపాధ్యక్షుడు ఎర్రమల ప్రసాద్ బిసి సెల్ అధ్యక్షులు వజ్రాల వెంకటేశ్వర్లు,గమ్మిడి ప్రసాద్, కొత్తపల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారి ఎండిపోయిన వృక్షాల తొలగింపు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో చేరి ప్రమాదకరంగా మారిన ఎండిపోయిన వృక్షాలను తొలగిస్తున్న పంచాయతీ కార్యదర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది.

# నిరుపేదల గుండెల్లో నిలిచిన నాయకుడు దూసరి స్వామి గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలో నేరడ గ్రామంలో తరతరాలు చెప్పుకునే విధంగా నిరుపేదల గుండెల్లో నిలిచిన నాయకుడు కామ్రేడ్ దూసరి స్వామి గౌడ్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. గురువారం ఆయన 23వ వర్ధంతి సభలో మాట్లాడుతూ మొట్ట మొదటిసారి హైదరాబాదు నుంచి చింతకాని మండలం నేరడ గ్రామంలో వారు అడుగుపెట్టిన రోజుల్లో కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు ఆచరిస్తూ గ్రామంలో అగ్రవర్ణాల చేతిలో నిరుపేదల నలిగిపోతున్న తరుణంలో గ్రామానికి చేరుకొని పెత్తందారులను ఎదిరించి వందల ఎకరాలు బంజర భూములను పేదలకు పంచిపెట్టి ఘనత ఆయనకు ఉందన్నారు .అంతేకాకుండా గ్రామంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు స్కూలు లేని దౌర్భాగ్యమైన స్థితిలో ఉన్నప్పుడు పేదల పక్షాన నిలబడి నిరుపేదల పిల్లలు చదువుకునేందుకు గ్రామంలో పాఠశాల నిర్మించి విద్యార్థులకు సువర్ణ అవకాశాన్ని కల్పించిన మహానుభావుడు స్వామి గౌడ్ అన్నారు. ఇన్ని మంచి పనులు చేసిన అంత మంచి వ్యక్తికి గ్రామ ప్రజలు సర్పంచ్ గా కూడా గెలిపించి ఆయన రుణం తీర్చుకున్న ఘనత ఈ గ్రామ ప్రజలకు దక్కిందన్నారు. అంతేకాకుండా పెత్తందారులు పేద ప్రజల శ్రమను దోచుకుని వారిని అణగదుకుతున్న పరిస్థితుల్లో కూడా నిరుపేదలకు అండగా నిలబడి వారికి అవసరమైన పని కల్పించి గ్రామంలో ప్రజల దీవెనలు పొందిన వ్యక్తి అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు యొక్క ఆశయాలను దృష్టిలో పెట్టుకొని నేటి వరకు కూడా వారి కుటుంబం పార్టీని ముందుకు నడుపుతూ గ్రామంలో తిరుగులేని శక్తిగా నిలబడి పార్టీని బలోపేతం చేస్తున్న పరిస్థితులు ఇక్కడ కనబడుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్మల జితేందర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు, పావులూరి మల్లికార్జున్, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల సహాయ కార్యదర్శి అబ్బురి మహేష్, జానికిరాములు, గోగుల ఆది, అవులూరి రామిరెడ్డి ,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి ,మట్ట రవి, బాబీ, వెంకన్న ,వెంకటేష్ ,కనకయ్య, అంతోని తదితరులు పాల్గొన్నారు



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
02-08-2025


## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని గ్రామాల్లో, అంగన్వాడి సెంటర్‌లో తల్లి పాలవారోత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్, హే మీమా ,పర్యవేక్షణలో మండలంలోని అన్ని గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఈ నెల 1 తారీఖు నుండి7 వ తారీఖు వరకు నిర్వహిస్తారు.పుట్టగానే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ముర్రు పాలు ద్వారా విలువైన పోషకాలు అందుతాయని,బంగారం కంటే కూడా ముర్రుపాలు చాలా విలువైనయని,వాటిని తప్పనిసరిగా పిల్లలకు తాగించాలని వాటి వల్ల పిల్లలు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలకే కాకుండా తల్లికి కూడా అన్ని రకాలుగా మంచిదని




పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకట రమణ,డాక్టర్,అమిత, ఆరోగ్య సలహాదారు హేమ



లత, ఏ ఎన్ ఎం మాధవి ,మంజుల, అంగ న్వాడీ టీచర్స్ సిద్ధమ్మ,సప్న,అండాలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం పై గుర్తింపు సంఘం పోరుబాట



### సమస్యల పరిష్కారానికై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) ఆధ్వర్యంలో ఏరియాలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు మాట్లాడుతూ, సింగరేణికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, కార్మికులకు వెంటనే లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను అమలు చేయాలన్నారు. మెడికల్ రియంబర్స్మెంట్ చెల్లింపులు వెంటనే చెల్లించాలని, కార్మికులకు నాణ్యమైన బాటా బూట్లు అందించాలన్నారు. సింగరేణి ఆసుపత్రులలో



సిపిఆర్ఎంఎస్ ద్వారా రిటైర్డ్ కార్మికులకు అందించే చికిత్సలో చార్జీలు వసూలు చేయకూడదని డిమాండ్ చేశారు. రిటర్మెంట్ కార్మికులకు బెనిఫిట్స్ తక్షణమే సెటిల్ చేయాలని కోరారు. ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో ఏర్పడిన వివిధ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెర్క్స్ పై ఐటి ని యాజమాన్యమే భరించాలన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగస్తులను సైతం గౌరవంగా యాజమాన్యం సన్మానించి, వీడ్కోలు పలకాలని కోరారు. క్యాంటీన్ లలో కార్మికులకు నాణ్యమైన తినుబండారాలు అందించడంతోపాటు విటమిన్స్ పెంపుదలకు గ్రుడ్డు, బ్రెడ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దాగం మల్లేష్, గాండ్ల సంపత్, గొల్ల శ్రీనివాస్, మర్రి కుమారస్వామి, పారుపల్లి రాజేశం, కలువల శ్రీనివాస్, కే ఓదేలు, సృజన గీతిక, పారుపల్లి సంజీవ్, సోమశెట్టి రాజేశం, ఎగ్గెటి రాజేశ్వరరావు, సివి రమణ, ములకలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, విక్రమ్ సింగ్, సత్యనారాయణ, సాధనవేణి ప్రభాకర్, రాజేష్ యాదవ్, పిట్టు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరాహార దీక్షలు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఆగస్టు ఒకటి, రెండు, తేదీలో నిరాహార దీక్షలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్ట ణంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు మధ్యా హ్న భోజన కార్మికుల నిరాహార దీక్షలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. సమ స్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి కి అందజేయడం జరిగినది. ఈ నిరాహార దీక్షలకు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్రాములు ఎండీఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి వస్తున్న ఎదబడుగు బలహీన వర్గాల పిల్లలకు మధ్యాహ్నం ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని, మంచి లక్ష్యంతో ప్రభుత్వం ఆ పథకాన్ని తీసుకొచ్చిన ఆచరణలో మాత్రం ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితుల్లో ప్రభుత్వం పథకాన్ని కొనసాగించడం సరికాదన్నారు. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండి పెట్టే కార్మికులు కూడా అదే సామాజిక వర్గానికి చెందిన పేదవారేనని ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఆరు నెలల తరబడి కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెట్టిన బిల్లులు చెల్లించకపోతే ఏ రకంగా భోజనాన్ని వండి పెడతారని ప్రశ్నించారు. ప్రభుత్వం పెట్టిన మెనూ ప్రకారం ఒక విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలంటే 25రూపాయలు ఖర్చు అవుతుందని ప్రభుత్వం మాత్రం 11 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరి అయినది కాదు ఆ డబ్బులు కూడా సరైన సమయంలో ఇవ్వకుండా ఆరు కోట్ల రూపాయలు ఒక కామారెడ్డి జిల్లా కే బకాయి ఉందంటే ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవచ్చన్నారు. కాబట్టి జిల్లాకు రావలసిన ఆరు కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలని గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, సౌకర్యాలు కల్పించాలని యూనిఫారం, గుర్తింపు కార్డులు, ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 10000 రూపాయల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్చే స్తున్నామన్నారు. ఈరోజు ప్రారంభమైన నిరాహార దీక్షలు 2 రోజుల పాటు కొనసాగు తాయని ప్రభుత్వం ఇప్పటికైనా బిల్లులు చెల్లించకపోతే సమ్మె కైనా సిద్ధంగా ఉన్నామని నిరాహారదీక్షలో యూనియన్జిల్లా అధ్యక్షురాలు సోఫియా భాషామియా, బాలరాజు,సంగీత ,సరళ,స్వరూప శు క్రవారం నాటి ప్రారంభ దీక్షలో కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ,నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## 'ఘనంగా వన మహోత్సవం'

### ముఖ్య అతిథిగా ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని మడుగు తాండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ హేమచందన పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ఎంత అవసరమో వివరించారు. ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషి స్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మొక్క లు నాటిన అధికారులు ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి, ఇతర అధికారులు,పాఠశాల విద్యార్థులతో కలిసి



మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సునీత, అటవీ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధారి మండలంలో ఆర్డీఓ పార్థ సింహా రెడ్డి పర్యటన..



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలో పలు గ్రామాలలో శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థ సింహారెడ్డి పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.గండివెట్ తండా, హేమ్లా నాయక్ తండా, మరియు మడుగు తండా గ్రామాలలో ఆర్ఓఎఫ్ఆర్ పథకం కింద నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. గండివెట్ తండాలో జరిగిన 'డ్రై డే, ఫ్రై డే' కార్యక్రమంలో పాల్గొన్నారు.మడుగు తండాలోని ప్రాథమిక పాఠశాలలో అటవీ శాఖ నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎఫ్ఆర్ఓ హేమ చందన, పంచాయితీ కార్యదర్శులు,అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పరామర్శించిన

### -రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బద్దంఇంద్రకరణ్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్

బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి గుండెపోటు వచ్చినందున ఆయన ఇంటికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి , బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ,పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు పౌష్టిక ఆహారం తీసుకుని తగు జాగ్రత్తలు పాటించమని ఆయన సూచించారు.ఆయన వెంట ఎక్స్ ఎంపీపీ ,బైండ్ల సుదర్శన్, మరియు విజయ డైరీ అధ్యక్షులు వి, గాలి రెడ్డి ,అమర సేన రెడ్డి, రామచంద్రారెడ్డి , బి వెంకట స్వామి, డి లింగం ,శంకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## వ్యక్తిగత సహాయకులు పాతూరి లక్ష్మారెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవం

### పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి...




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి వ్యక్తిగత సహాయకులు పాతూరి లక్ష్మా రెడ్డి పదవీవిరమణ సన్మాన మహో త్సవలో శుక్రవారం నాడు పోచారం ముఖ్య అతిథిగా పాల్గొనడంతో సన్మాన మహో త్సవం వైభవంగా జరిగింది.ఈకార్యక్రమంలోరాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసులబాలరాజు , పోచారం శంభురెడ్డి ,మాజీడీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, నుడా ఛైర్మెన్ కేశ వేణు జడ్పీ సీఈవోసాయగౌడ్ ,జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ,బాన్సువాడ నియోజకవర్గప్రజాప్రతినిధులు, నాయకులు, నిజామాబాద్జిల్లా రుద్రూర్మండల పంచాయతీ అధికారిగా పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బి ఎల్ ఎన్ గార్డెన్స్లో బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి ప్రజా ప్రతినిధులు,నాయకులు పెద్ద ఎత్తున హాజరై లక్ష్మా రెడ్డి దంపతులను పూలమాల,నూతన వస్త్రాలు, శాలువ, మెమంటోలతో ఘనంగా సత్కరించారు.

## గాంధారిలో ఘనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు రాజుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు బహుకరించడంతో పాటు మొక్కలు నాటారు.ఈ వేడుకల్లో తూర్పు రాజులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శి,ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## భిక్కనూర్ ఏపీఎంగా ఆర్ ,సాయిలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల సమైక్య ఏపీంగా ఆర్, సాయిలు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ ను దోమకొండ మండలానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో రాజంపేట మండలంలో విధులు నిర్వహిస్తున్న సాయిలు, నియమించారు. ఈ మేరకు కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మహిళా సమైక్య ప్రతినిధులు ఆయనను అభినందించారు. మహిళా సమైక్య అభివృద్ధికి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రాజమణి, కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి సునీత, సీసీలు, సిఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్జల్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని గుర్జల్ గ్రామంలో శుక్రవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ ఆదేశాల మేరకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణి చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లబ్ధి దారులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ భాస్కర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఇంది రమ్మ సభ్యులు శ్యామ్ శ్రీనివాస్ గంగారాం రాజు చందర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు బిక్కనూర్ మండలానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ రాక



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ వస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయంలో లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. లబ్ధిదారులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉదయం 9 గంటలకు స్థానిక గ్రామసచివాలయం వద్దకు రావాలని ఆయన కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
02-08-2025



# మొక్కలు నాటిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ని సబ్ కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నాడు మహోత్సవంలో భాగంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ప్రత్యేకంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లు పెంచడం ద్వారా కలిగే లాభాలు వివరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి పెంచి పెద్ద చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబ రచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, రెవెన్యూ, అటవీశాఖ, మున్సిపల్ అధికారులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ 17వ వార్షికోత్సవం..

## మధు ప్రవీణ్ కుమార్ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ

## సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్

## యువ సభ్యుల ద్వారా చేపట్టనున్న మరిన్ని వినూత్న కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ 17వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్ లోని హోటల్ అమృత క్యాసెల్‌లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతలు చేపట్టింది. మధు ప్రవీణ్ కుమార్ క్లబ్ అధ్యక్షుడిగా, రాహుల్ చౌహాన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీతో పాటు ఏడుగురు కొత్త సభ్యులు క్లబ్‌లో చేరారు.సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్,వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, క్లబ్ నూతన అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్, ఆయన బృందం ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాదు, అది సేవా మూర్తుల సమాహారం అన్నారు. కొత్త కమిటీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని నమ్మకం ఉందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...సమాజ మార్పులో ప్రతి సభ్యుడి పాత్ర కీలకం అన్నారు. యువ సభ్యుల ద్వారా మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టాలి అని పిలుపునిచ్చారు.క్లబ్ డైరెక్టర్ శ్యామ్ గత 17 సంవత్సరాలుగా సంఘానికి అందిస్తున్న అంకితభావ సేవలను సభ సభ్యులు ఈ



సందర్భంగా ప్రశంసించారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి విభాగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని డైరెక్టర్లు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు టి. ఆనంద్, రాకేష్ అల్లాపూర్, మెహర్, మనీష్, డా. స్రవంతి, విక్రమ్, సుధ, సుభశ్రీ, అనిల్ మాలో, మూర్తి తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుంది...

# రో స్టార్ పాయింట్ విధానానికి వ్యతిరేకంగా ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉమ్మడి మండలాల మాల సంఘం ఆధ్వర్యంలో రోస్టర్ పాయింట్ విధానానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. 22వ రోస్టర్ పాయింట్ కారణంగా మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ, నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో కోటగిరి ఉమ్మడి మండలాల మాల సంఘం ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# 5న కామారెడ్డిలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహకసభ..

## మ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జిమంథని సామ్యేల్ మాదిగ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అవయవలోపాలతోఎలాంటిపనులుచేసుకోలేకున్నవారికి, కన్న తల్లిదండ్రులకు, తోడబుట్టిన వారికి, జీవితభాగస్వాములైనవారికి, ఇటుకుటుంబంలో, అటుసమాజంలో వివక్షతకు గురిఅవుతున్న వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం బాధాకరం విషాదకరం అని తెలియజేస్తున్నాం. అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని పెన్షన్ దారులఅందరికీ అండగా నిలబడుతామని తెలియచేస్తున్నాం. శుక్రవారం బాన్సువాడ గెస్ట్ హౌస్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా వికలాంగుల నాయకులు కుమ్మరి సాయిలు( దివ్యాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు) బర్ధవత్ రాంసింగ్,దాదం రాములు పెద్దబోయిన దత్తు, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగారాం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్కనూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం





టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్, హేమిమా, ఆదేశాల మేరకు శుక్రవారం ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీజన్ వ్యాధుల పట్ల అవగాహనను కల్పిస్తూ, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజన్ వ్యాధుల నుండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. హేమలత, మాధవి, శ్యామల, అంగన్వాడి టీచర్ జ్యోతి, రాణి, సబిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు పరిశీలన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మండల స్పెషల్ ఆఫీసర్ అనిల్, బీర్కూరు మండల ఇన్చార్జ్ ఎంపీడీవో మహబూబ్ లు శుక్రవారం నాడు పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్ కాలనీ లో డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల కు సంబంధించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లోని ఒక గల్లీలో డ్రైనేజీ, మూడు సీసీ రోడ్లు పెండింగ్ ఉన్నాయని అన్నారు. సంబంధిత అధికారులతో ఎస్టిమేషన్ వేయించి, బడ్జెట్ మంజూరు చేయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డివిజన్ లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అభివృద్ధి కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, కాలనీ అధ్యక్షులు అంజయ్య యాదవ్, సెక్రటరీ కె.రమేష్, ఆర్.ఆంజనేయులు, కోటేశ్వరరావు, ఎల్.రాజు, పి.పోచయ్య, తాత బాబు, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, స్వరూపా, దేవి, యోగేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా జీ బ్రహ్మేంద్రరావు పుట్టినరోజు, పదవి విరమణ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జి. బ్రహ్మేంద్రరావు డి.ఈ/ డి.పి.ఈ సికింద్రాబాద్, తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగ సంస్థ కార్య నిర్వక అధ్యక్షులు జీ. బ్రహ్మేంద్ర రావు పుట్టినరోజు, పదవీ విరమణ సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో వారి కార్యాలయం నుంచి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి జీ బ్రహ్మేంద్రరావు కుటుంబ సభ్యులు, బీసీ విద్యుత్ ఉద్యోగా సంస్థ అధ్యక్షులు కొండపాక కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, ప్రేమ్, వెంకటేష్ కూకట్ పల్లి ఆంధ్రప్రభ విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్, వారి మిత్రుమండలి, పి ఎల్ ప్రసాద్, బుల్లెట్ రవి, రవీందర్, రూబిన్, హరికుమార్, సత్య, అర్జున్, శంకర్ నాయుడు, భాను, ప్రవీణ్, మారుతి సాగర్, అనిల్ యాదవ్, ప్రసాద్ గౌడ్, రాధికా గౌడ్, కిషోర్, శంకర్, మహేష్, గోపి జయనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, వారి మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య ఘనంగా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువులతో సత్కరించి పూల దండలు ను వేసి బ్యాండ్ మేళం మధ్య టపాసులు కాలుస్తూ ఘనంగా సత్కరించి ఊరేగింపుగా వారి నివాసం వద్దకి తీసుకువెళ్లారు.

# బాన్సువాడ లయన్స్ క్లబ్ సభ్యుల ప్రత్యేక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ టీచర్స్ కాలనీ లోని లయన్స్ భవన్లో అధ్యక్షులు బెజగం వెంకటరమణ టీచర్ ఆధ్వర్యంలో జనరల్ బాడి మీటింగ్ శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది.అనేక సమాజ సేవ కార్యక్రమాలు చేయడంగురించిచర్చించారు.సమాజ సేవలో భాగంగా రెండు మృత శరీరాల శీతలీకరణ పెట్టె (డెడ్ బాడి ఫ్రీజర్స్)లను అందుబాటులో ఉంచడం జరిగింది. అంత్యక్రియలకు రక్తసంబదికులు కానీ,కావలసిన వారు సకాలంలో చేరుకొని సందర్భంలో కానీ,మరే ఇతర కార ణాల వల్ల కానీ మృతదేహం కొద్దికాలం అంటే రెండు,మూడు రోజులు చెడిపోకుండా ఉండడానికి ఈడెడ్బాడిఫ్రీజర్సాడుతాము. బాన్సువాడ పట్టణ, పరిసరప్రాంతాల వారికి ఎలాంటి రుసుము లేకుండా ఇస్తామని కావాల్సిన వారులయన్స్ క్లబ్బాన్సువాడవారినిసంప్రదించాలని అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ లయన్స్ క్లబ్ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# "విపత్తులపై ఎన్‌డిఆర్‌ఎఫ్ అవగాహన కార్యక్రమం"

## విపత్తు సమయం లో దేశవ్యాప్తంగా ఎన్ డి ఆర్ ఎఫ్ చేస్తున్న సేవలు అమోఘం..

## ప్రిన్సిపల్ పొక్కుల సదానందం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ,మహబూబాబాద్ లో ఎన్డీఆర్ఎఫ్(జాతీయ విపత్తుల ప్రతిస్పందన దళం) ఆధ్వర్యంలో విపత్తులపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సహకారంతో ఏర్పాటు చేశారు.విపత్తుల సమయంలో మనం తీసుకునే జాగ్రత్తలు ముఖ్యంగా వరదల వల్ల, అగ్ని ప్రమాదాల వల్ల, గ్యాస్ లీకేజీ ప్రమాదాల వల్ల, భూకంపాల వల్ల, ఉరుములు మెరుపులతో కూడుకొని పిడుగులు పడేటప్పుడు,తీసుకోవలసిన జాగ్రత్తలు,వరదల సమయము లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వర్షాలు పడ్డప్పుడు కరెంటు స్తంభాలను తాకడం వల్ల వల్ల జరిగే ప్రమాదాలను, దేశవ్యాప్తంగా ఎన్ డి ఆర్ ఎఫ్ చేసిన సేవలను వారి సాహసాలను విద్యార్థులకు వివరించారు గ్రామీణ ప్రాంతాల్లో పొలాల్లో సాధారణంగా జరిగే కరెంటు ప్రమాదాలు ,పాముకాటు, విష సర్పాల రకాల మొదలగు వాటిపైన తీసుకోవలసిన జాగ్రత్తలు చక్కగా వివరించారు.చిన్న పిల్లలకు కానీ,పెద్దవారికి కానీ,శ్వాస సంబంధమైన గుండె సంబంధమైన ప్రమాదాలు కలిగినప్పుడు, సి పి ఆర్ ఏ విధంగా చేయాలి అని పరికరాలను ఉపయోగించి పూర్తి అవ గాహన కలుగజేశారు. కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షత న జరిగిన ఈ కార్య క్రమాన్ని, మహబూబాబాద్ ఎమ్మార్వో చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్ డి ఆర్ ఎఫ్ దళాలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో సబ్ ఇన్స్పెక్టర్, సూరయ్య, ఎన్డీఆర్ఎఫ్ కెప్టెన్లు,దళాలు,కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్.. ప్రజలవద్దకు కాంగ్రెస్..

## ప్రజా చైతన్యం అభివృద్ధికి నాంది..బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తలపెట్టిన పల్లె పల్లెకు కాంగ్రెస్, ప్రజలవద్దకు కాంగ్రెస్, ప్రజా చైతన్యం అభివృద్ధికి నాంది..జనహిత పాదయాత్ర రెండవ రోజు అందోల్ నియోజకవర్గంలో నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్రలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
02-08-2025


# ముఖ్యమంత్రి దృష్టికి సింగరేణి కార్మికుల సమస్యలు

## రాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశమైన ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ సమావేశమై, సింగరేణి కార్మిక సమస్యలపై చర్చించారు. ప్రధానంగా మారుపేరుల మార్పిడి, సొంతింటి కల నెరవేర్చడం, పెర్క్ పై ఐటి మాఫీ, కార్మికుల సూపర్వైజర్ల ఆశలు అడియాసలు చేస్తున్న మెడికల్ బోర్డు ప్రక్షాళన తదితర వాటిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా గత ఆర్థిక సమస్యలు 2024-25 లో సింగరేణి సంస్థ అత్యుత్తమ ఉత్పత్తిని, లాభాలను గడించిందని, సింగరేణికి వచ్చినం లాభాల నుండి నుండి కార్మికులకు లాభాల వాటా 35 శాతం ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి విస్తరించి ఉన్న 11 నియోజకవర్గాల్లో కార్మికుల కాంగ్రెస్ పార్టీకి అగ్ర తాంబూలం ఇచ్చారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సింగరేణి కార్మికుల కృషి ఎంతో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై కార్మికులకు ఎంతో విశ్వాసం ఉందని, కార్మికుల సమస్యలు త్వరగ తీర్చాలని కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి స్పందిస్తూ, సింగరేణి కార్మికులు దేశ అభివృద్ధిలో, తెలంగాణ పునర్ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలు తీర్చడం తన బాధ్యత అని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ఇందన శాఖమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో, సింగరేణికి సంబంధించిన అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసేలా, తగు సూచనలు ఇచ్చి, కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా జులై 31న సింగరేణి డైరెక్టర్లతో జనక్ ప్రసాద్ సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడికల్ బోర్డులో వచ్చిన ఫలితాలు చాలా దారుణమని, దాదాపు తొమ్మిది నెలలు జీతాలు కోల్పోయి, కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్న కార్మిక లోకానికి ఈ మెడికల్ బోర్డులో అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత ఉన్న మెడికల్ బోర్డు విధానం సరిగ్గా లేదని, దానిని పూర్తిగా ప్రక్షాళన చేసి, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుడు దరఖాస్తు చేసుకుంటే వెంటనే అన్ ఫిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐటియుసి నాయకత్వం కల్లబొల్లి మాటలు చెప్పి కార్మిక లోకాన్ని వంచించాలని చూస్తుందని, మొన్నటికి మొన్న స్ట్రక్చరల్ సమావేశంలో మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు అండర్ గ్రౌండ్ మెడికల్ అన్ ఫిట్ అయితే సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి యాజమాన్యం ఒప్పుకుందని మిఠాయిలు పంచి, సంబరాలు జరిపారని, కానీ నేడు వచ్చిన మెడికల్ బోర్డు ఫలితాలు అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయినా మైనింగ్ సూపర్వైజర్ కార్మికుని సర్ఫేస్లో జనరల్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు యాజమాన్యం ఇచ్చిందని, దీనికి ఏఐటియుసి నాయకత్వం కార్మిక లోకానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధపు ప్రచారాలను, మోసాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సింగరేణి కార్మికులకు అండగా ఉంటున్న సంఘమేదో ఇప్పటికైనా కార్మికులు గుర్తించాలని కోరారు.

# ముఖ గుర్తింపుతో టీచర్ల హాజరు



హైదరాబాద్ :రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్)) హాజరు విధానం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చింది. పాఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిం చే ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి తొలి రోజు ఎఫ్ఆర్ఎస్ వి ధానంలో హాజరు నమోదు చేసుకున్నారు. విద్యాశాఖ పరిధిలో ప్ర భుత్వ పాఠశాలలు మొత్తం 24,973 ఉండగా అందులో బోధన, బోధనేతర సిబ్బంది కలిపి మొత్తం 1,28,760 మంది ఉన్నారు. కాగా శుక్రవారం ముఖ గుర్తింపు హాజరు యాప్(ఎఫ్ఆర్ఎస్) ద్వారా 96,327 (75 శాతం) మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 89,922 (93.3 శాతం) మంది తమ హాజరును ముఖ గుర్తింపు హాజరు యాప్ ద్వారా నమోదు చేసుకున్నారు. కొన్ని జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి అమలు చేశారు. ఆయా చోట్ల సత్ఫలితాలు ఇవ్వడంతో అన్ని జిల్లాల్లో చేపట్టాలని నిర్ణయించారు.

## ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా హాజరు

ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (డిఎస్ఇ ఎఫ్ఆర్ఎస్) యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్ఎంలు, టీచర్ల, నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలు చేస్తున్నారు. హెచ్ఎంలు తమ సెల్‌ఫోన్‌లోని డిఎస్ఇ యాప్‌లో టీచర్ మాడ్యూల్ టీచర్లకు, నాన్‌టీచింగ్ మాడ్యూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు, పాఠశాల సమయం తదితర వివరాలు అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లలో సంబంధిత యాప్‌లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు.

# ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు

## ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలి

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొల స్ట్రామ్ అంటారని ఇందులో ప్రోటీన్లు, మరియు రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని, వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమృతంతో సమానమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ తెలిపారు. ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని. అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయని అంతేకాక, కామెర్లు, విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని తెలిపారు.

# మెడికల్ బోర్డు ఫలితాలు దుర్మార్గం

## హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-** సింగరేణి మెడికల్ బోర్డు జూలై 30, 31న నిర్వహించగా అందులో ప్రకటించిన ఫలితాలు చాలా దుర్మార్గమని సింగరేణి ఇంజనీరింగ్ అండ్ మైనర్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హయ్యర్ రిఫరల్ పేరుతో 9 నెలలు 52మంది కార్మికులకు జీతాలు రాకుండా చేసి, కోత పెట్టి, చివరకు కేవలం ఐదుగురిని మాత్రమే అన్ఫిట్ చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. 47 మంది కార్మికులను అన్యాయంగా ఫిట్ ఫర్ సేమ్ జాబ్ అంటే ఇంతకన్నా దారుణం ఏముంటుందని మండిపడ్డారు. కార్మికులు ఫిట్ అయితే తొమ్మిది నెలల క్రితమే వాళ్లను వాళ్ళ పనికి పంపిస్తే తొమ్మిది నెలల జీతం దగ్గరదగ్గరగా 15 నుండి 20 లక్షల రూపాయల వరకు నష్టపోకుండా ఉంటారనన్నారు. 52మంది కార్మికులు హయ్యర్ రిఫరల్ పోయిన వారిని తొమ్మిది నెలలు అన్ఫిట్ లో ఉంచి, ఇప్పుడు అందరూ ఫిట్ అంటే, అన్ ఫిట్ కు బేరం కుదరలేదా, డబ్బులు ముట్ట లేదా, అందుకే ఫిట్ చేశారా అని ప్రశ్నించారు. నిజంగా వారు ఆరోగ్యం బాగుంటే నేడు ఫిట్ ఇచ్చి ఆరోజు ఎందుకు ఫిట్ ఇవ్వలేదన్నారు. వెంటనే వీళ్ళందరికీ మరల మెడికల్ బోర్డు నిర్వహించి, అందరిని అన్ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అన్ఫిట్ లపై హెచ్ఎంఎస్ తో పాటు సింగరేణి కార్మికులకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. రెండు సంవత్సరాల సర్వీస్ ముందుగా



మెడికల్ బోర్డుకు దరఖాస్తు పెట్టుకున్న కార్మికులకు హైదరాబాద్ డాక్టర్లు, కొత్తగూడెం డాక్టర్లు కాకుండా ప్రతి ఏరియా ఆసుపత్రులలో అక్కడివారిని అక్కడే మెడికల్ బోర్డు నిర్వహించి, ప్రతి కార్మికుడిని అన్ఫిట్ చేస్తే మెడికల్ దందా అనేది ఉండదని సూచించారు. మెడికల్ బోర్డులో డిసిగ్నేషన్ ప్రొటెక్షన్ లేకుండా ఓవర్ మేన్ లను, సర్దార్ లను, ఫిట్టర్ ఎలక్ట్రిషన్ లను అందరినీ జనరల్ అసిస్టెంట్ గా డీ ప్రమోట్ చేస్తూ, కార్మికులు కడుపు కొట్టడమేనని, ఇదేనా సుటబుల్ జాబ్ అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వారిని జనరల్ అసిస్టెంట్ గా మార్చి, వారిని మానసిక ఆందోళనకు లోనై గుండెపోటు రావచ్చునని, ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవచ్చునని, వారికి ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత యాజమాన్యం దే అని తెలిపారు. ఈ విషయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు వైఫల్యం చెందాయని, ఇప్పటికైనా వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. మైనింగ్, టెక్నీషియన్ లకు డెసిగ్నేషన్ ప్రొటెక్షన్ మాట్లాడమని, వారికి వారి వారి పనులు ఇచ్చే విధంగా ఒప్పందం చేశామని ఊదరగొట్టిన సంఘాలు, ఇదేనా మీరు చేసుకున్న ఒప్పందం అని ప్రశ్నించారు. 52 మంది కార్మికుల కుటుంబాలను సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలని, వారిని అన్ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఘనంగా బండి రమేష్ కార్యాలయం అసిస్టెంట్ పౌర్ణిమ జన్మదిన వేడుకలు..

## శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కార్యాలయం అసిస్టెంట్ పౌర్ణిమ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బండి రమేష్ పాల్గొని పౌర్ణిమచేత కేక్ కటింగ్ చేపించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, మధు, జి నరేష్, అశోక్ చారి, రఘుపతి,పాల్గొన్నారు..

# ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల విద్య పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి


## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**



శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో చిన్నగూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులునైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. పి.హెచ్.సి ప్రతి పాటశాల, హాస్టళ్ళ లోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అలెర్ట్ గా ఉండాలని అన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు

# జాతీయ ఉత్తమ చిత్రంగా ‘12th ఫెయిల్’



2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించడం జరిగింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా ‘12th ఫెయిల్’కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12th ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే -హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు ‘ది కేరళ స్టోరీ’ డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన ‘భగవంత్ కేసరీ’కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్‌మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్‌మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటుడు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- ౧ మరాఠీ) అందుకోవడం విశేషం.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999